సూర్య
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,2 మార్చి 2024

పంతం నానాజీ ఆధ్వర్యంలో జనసేనలో చేరిన బావిశెట్టి

– పండూరులో బావిశెట్టి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో వందమంది చేరిక

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రాజకీయ సమీకరణాలు మారుతున్న తరుణంలో రూరల్ నియోజకవర్గం వేడెక్కుతోంది. తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రకటన జరిగిన తర్వాత జోరందుకున్న నాయకుల పార్టీల మార్పులు, కాకినాడ రూరల్ నియోజకవర్గం గ్రామాలన్నింటిలో ప్రధాన పట్టు అభిమాన కార్యకర్తలు, నాయకులు ఉన్న గ్రామంగా పేరొందిన పండూరు గ్రామంలో భారీ మార్పులు. ప్రజారాజ్యం పార్టీ దగ్గర నుండి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్న పండూరు గ్రామ నాయకులు, నందిపాటి వెంకటరమణ, బావిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 100 మంది జనసేన పార్టీలో చేరారు. పంతం నానాజీ జనసేన పార్టీ కండువా వేసి స్వాగతించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆలోచన విధానాలు, జనసైనికులతో కలిసి పార్టీ కోసం కష్టపడి పంతం నానాజీని గెలిపించే బాధ్యత పండురులో తాను తీసుకుంటానని పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని బావిశెట్టి ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం నానాజీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో జనసేన ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని ఇక మీ గ్రామ ఆశీర్వాదం కావాలని, ప్రజారాజ్యంలో ఆనాడు చూసిన మార్పు మళ్లీ జనసేనలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బావిశెట్టి ప్రసాద్, బావిశెట్టి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు, పుల్ల శ్రీరాములు, చైర్మన్ శ్రీను, తాతాజీ, నందిపాటి వెంకటరమణ, బావీసెట్టి సత్యనారాయణ, పేకేటి బాలు, చెల్లుబోయిన అప్పారావు, అనుసూరి బాలు, శీలి గవాస్కర్, సవరం నాగార్జున తదితరులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

– ఓ పక్క సర్పంచ్‌లు – మరోపక్క టీడీపీ, జనసేన
– పోలీసులలో అసహనం
– భవన నిర్మాణ కార్మికులు సైతం ముట్టడి

కాకినాడ, మేజర్ న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని పంచాయతీల అభివృద్ధికి నిధులు, విధులు తక్షణమే కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకుర్యాలీగావస్తున్న సర్పంచ్‌ల ను, వారికి మద్దతుగా అలాగే గ్రామీణ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జనసేన టీడీపీ నాయకులు తరలి వచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకొని కార్యాలయంలోనికి వెళ్లకుండా బారీకేడ్లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సర్పంచులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అప్పటికే జనసేన టీడీపీకి చెందిన నాయకులు అక్కడికి హాజరు కావడంతో ఈఉద్రిక్తతబాగాపెరిగింది. దీంతో పోలీసుల లో అసహనం పెరిగి కలెక్టరేట్‌లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. కొంతసేపు పోలీసులకు, రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ భారీనినాదాలుచేశారు. అదే సమయా నికి ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేసిన భవన నిర్మాణ కార్మికులు చేరుకున్నారు ముప్పేట దాడి జరిగింది. ఈ సందర్భంగా ఏ ఒక్కరిని లోపలికి అనుమతించేందుకు పోలీసులు అంగీకరించలేదు. దీంతో ఎవరికి వారే గేట్లు తోసేసి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు. ఓ సందర్భంలో మీడియాను కూడా పోలీసులు గెంటేసారు. ఈ సందర్భంగా ధర్నానుఉద్దేశించిరాష్ట్ర పంచాయతీఛాంబర్ అధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మిలు ప్రసంగించారు. గత మూడేళ్లుగా తమ గ్రామాలలో అభివృద్ధికి నోచుకోకపోగా రోడ్లు, కాలువలు,తాగునీరు,వీధిదీపాలువంటివి ప్రజలకు సమకూర్చలేక ఉత్సవ విగ్రహాలుగామాసర్పంచ్‌లు మిగిలి పోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు వేసిన ప్రజలను మమ్మల్నితిడుతున్నా ఏమి చేయలేకపోతున్నా మని, దీనికి కారణం పంచాయతీలకు ఇవ్వాల్సిన వాటా నిధులు ఇవ్వకపోగా ఇతర ఆదాయం ద్వారా వచ్చే తమ సొంత నిధులను, కేంద్ర ప్రభుత్వం తమ గ్రామాల అభివృద్ధి కోసం పంపిన 14, 15వ ఆర్థిక సంఘం నిధుల వేల కోట్ల రూపా యలను రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం దొంగిలించి తన సొంత పథకాలకు, అవసరాలకు దారి మళ్లించి వినియో గించుకుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక గ్రామ వాలంటీర్లు, సచివాలయ గృహసారథులు, కన్వీనర్లను కొత్తగా ప్రవేశపెట్టి పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల హక్కులు, అధికారాలను తొక్కిందన్నారు. తమ న్యాయమైన పోరా టానికి మద్దతిచ్చిన టీడీపీ, జన సేనకి వారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ ప్రభు త్వం స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వటం లేదని అందు వల్ల జగన్, వైసీపీలను ఓడించి రాష్ట్రాన్ని కాపాడాలంటూ వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 12,918 గ్రామాల్లోని మూడు కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ రాజేంద్రప్రసాద్, లక్ష్మి, ప్రతాప్ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని ఓడించాలని అప్పుడే స్థానిక సంస్థలకు నిధులు విధులు వస్తాయని వారు చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను సమర్పించారు. టిడిపి జనసేన తరఫున కాకినాడ రూరల్ పార్టీ అభ్యర్థి పంతం నానాజీ, రెండు పార్టీల నాయకులు సీతయ్య దొర, వి.వై. దాస్, భోగిరెడ్డి గంగాధర్ తదితరులు కలెక్టరేట్‌లోకి వచ్చే ప్రయత్నం చేసారు. తమను ఎందుకు లోనికి అనుమతించరంటూ గేట్లు తోసుకుని లోనికి వచ్చేసారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కొద్దిసేపటి తరువాత సర్పంచుల సంఘం ప్రతినిధులను లోనికి పంపారు. భవన నిర్మాణ కార్మికులను మాత్రం లోనికి అనుమతించలేదు. దాదాపు మూడు గంటలపాటు గంద రగోళ పరిస్థితులు నెలలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై వినోద్ రాజు, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు చుక్కా ధనంజయ యాదవ్, తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.శాంతకుమారి ,రంబాలరమేష్‌కుమార్, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి జల్లి బాలరాజు, నాయకులు ప్రభాత్, నందమూరి రాజా, చిక్కం దొరబాబు, పెద్దిరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

మాటల యుద్ధంతో ముగిసిన
పొలిటికల్ వార్

అనపర్తి, మేజర్ న్యూస్ : రాజకీయంగానే కాదు, మాటల యుద్దానికైన, పొలిటికల్ వార్ కైన పులివెందులకు ఏ మాత్రం తీసుపోమని అనపర్తి రాజకీయ నాయకులు మారో మారు నిచూపించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య జరిగిన అవినీతి ఆరోపణ మాటల యుద్ధం శుక్రవారం తారా స్థాయికి చేరుకుంది. నువ్వు దొంగ అంటే, కాదు కాదు నువ్వే దొంగ అంటూ ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు ఎక్కు పెట్టుకున్నారు. అవినీతి ఆరోపణపై ఆధారాలతో సహా నిరూపించేందుకు ఇద్దరు నాయకులు చర్చకు సిద్ధమయ్యారు. కానీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని రామవరం గ్రామం నుండి బయటకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, పోలీసులు మధ్య వాగ్వాదం ఏర్పడింది. అనపర్తి వచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే ప్రయత్నించినప్పటికీ పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే చేసిన అవినీతిని ఆధారాలతో సహా నిరూపించేందుకు, చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని పోలీసులు తనకు అనుమతి ఇవ్వాలని కోరినప్పటికీ శాంతిభద్రతల దృశ్య అనుమతి ఇచ్చేది లేదని చెప్పి, ప్రివెంట్ అరెస్టు పేరుతో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు చేసి రామవరం నుండి కొవ్వూరు మీదుగా దేవరపల్లి వరకు తీసుకుని వెళ్లి వెనక్కు తీసుకొచ్చారు. ఎమ్మెల్యే చేసిన అవినీతి ఆధారాలతో సహా నిరూపణ అవుతుందని గ్రహించి పోలీసులను అడ్డుపెట్టుకుని హైడ్రామా చేశారని ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కూడా మాజీ ఎమ్మెల్యేపై విరుచుకు పట్టారు. నువ్వు చేసిన అవినీతి ఆధారాలతో సహాసిద్ధంగా ఉన్నాయని, నీవల్ల దగా పడ్డ బాధితులు కూడా సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతి చిట్టా విప్పారు. దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రావాలని, లేనిపోని ఆరోపణ మానుకొని నిజాయితీగా బతకడం నేర్చుకోవాలని అన్నారు. ఎవరు అవినీతిపరులు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని ఆరోపణలు చేసినంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. సవాళ్లు విసురుకున్న నేపథ్యంలో వైసీపీ నాయకులు , కార్యకర్తలు ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి వెంట ఉండగా, టిడిపి నాయకులు కార్యకర్తలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వెంట నిలిచారు. ఈ మాటల యుద్ధం చూస్తుంటే రానున్న రోజుల్లో ఎన్ని పరిణామాలకు దారితీస్తుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎవరి ఆరోపణలో ఎంత నిజము ఉందో వేచి చూడాలి.

కాపులకి సీట్ ఇస్తే.... ఆ కిక్కే వేరబ్బా

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంపీ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాటిలో మూడు అమలాపురం, రాజోలు, పి.గన్నవరం ఎస్సీ రిజర్వ్డ్ స్థానాలుకాగా మిగిలిన నాలుగు స్థానాలు మమ్మిడివరం, రామచంద్రపురం, మండపేట, కొత్తపేట నియోజవర్గాలు జనరల్ స్థానాలు. కోనసీమ జిల్లా పరిధిలో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన కాపు సామాజికవర్గానికి జనసేన నుండి ప్రాతినిధ్యం లేదని ఆ సామాజికవర్గం తీవ్ర అసంతృప్తిలో ఉంది. జనరల్ స్థానాలైన మండపేట, కొత్తపేట, మమ్మిడివరం టిడిపి అభ్యర్థులను ప్రకటిం చింది. ఇక జనరల్ స్థానం రామచంద్రపురం మాత్రమే మిగిలి ఉంది. ఇక్కడ నుండైనా కాపులకు ప్రాతినిధ్యం దక్కుతుందా అనే అనుమానం కాపు సామాజికవర్గాన్ని కలచివేస్తుంది. జనసేన టిడిపి పొత్తు ఖరారైనప్పటి నుండి టిక్కెట్ల పోటీ భారీగా ఉంది. దీంతో జనసేనకు గంపగుత్తగా కాపు కాసేకాపు సామాజికవర్గానికి న్యా యం జరుగుతుందా అనే చర్చ జిల్లాలో నడుస్తుంది. రామచం ద్రపురం నుండి అయినా కనీసం కాపులకు ఒక స్థానం కేటాయించాలనికాపు వర్గాలు గట్టిగా కోరుకుంటున్నాయి అయితే పొత్తులో భాగంగా ఇక్కడ కూడా శేట్టిబలిజలకు అదీ టిడిపికి కేటాయిస్తారని కొందరు ప్రచారం చేయడంతో కాపు సామాజికవర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో కూడా జనసేనకు బలమైన కేడర్ ఉండడం గమనార్హం. ఈ విషయాన్ని పార్టీవర్గాలు దగ్గరజనసేన నాయకులు ప్రస్తావిస్తున్నారు.

ఆత్రేయపురంలో గ్యాస్ దోపిడీ

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం మండలంలో గ్యాస్ కంపెనీ ఏజెన్సీ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇష్టానుసారంగా ధరలు పెంచుతూ గృహవినియోగదారులను దోచుకుంటున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఆత్రేయపురం లాకులు వద్ద ఉన్న భారత్ అంజని గ్యాస్ సిలిండర్‌కు వినియోగదారుల నుంచి రూ.9-35 వసూలు చేయవలసి ఉండగా అదనంగా 15 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కేంద్రం పెట్రోలియంశాఖ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ధరకు వినియోగదారుడికి గ్యాస్ ఏజెన్సీలు సిలిండరు డోర్ డెలివరీ చేయవలసి ఉండగా 15 రూపాయలు అధికంగా వసూలు చేయడంపై గృహిణులు మండిపడుతున్నారు. గ్యాస్ సిలిండరును ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విక్రయాలు జరిపే విధంగా నియంత్రించవలసిన రెవెన్యూ పౌసరఫరాల శాఖ అధికారులు మామూళ్ళ మత్తులో తూగుతుండడంతో గ్యాస్ కంపెనీ ఏజెన్సీల నిర్వాహకులు గ్యాస్ సిలిండర్ పేరుతో అధిక ధరలు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ పౌర సరఫరాలశాఖ అధికారులు గ్యాస్ ధరలను ఆత్రేయపురం మండలంలో నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రజకుల సంక్షేమం
తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

– దువ్వారపు రామారావు & వనమాడి కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : రజకుల సంక్షేమం, రజకుల భవిష్యత్తుకు ప్రణాళిక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దువ్వారపు రామారావు, కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా బీసీ సెల్ రజక సాధికార కమిటీ కన్వీనర్ ఎ.వి.డి. మెంటారావు ఆధ్యక్షతన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం రజక భరోసా బాట సమావేశం నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం సమావేశాన్ని కొనసాగించారు. తెలుగుదేశం పార్టీ రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపసాల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర శెట్టిపల్లిజి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, చప్పిడి వెంకటేశ్వరరావు, తాతపూడి రామకృష్ణ, పెరిక కన్వీనర్ వనపర్తి బద్రి, తదితరులు ప్రసంగించారు. రజకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తీర్మానాలు చేశారు.

ఈ సందర్భంగా దువ్వారపు రామారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ కులాలకు ఆదరణ పథకం ద్వారా కులవృత్తులు చేసుకునే వర్గాల వారికి సామాగ్రి పనిముట్లు, రజకులకు వాషింగ్ మిషన్, ఐరన్ బాక్సులు, సబ్సిడీపై అందించి వారిని ఆదుకోవడంతో పాటు సబ్సిడీ ద్వారా రుణాలు అందించడం జరిగిందని, బీసీ విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ లను నిర్మించి, విదేశీ విద్యను అభ్యసించుటకు విదేశీ విద్య కానుకను అందించి వారి భవిష్యత్తుకు తోడ్పాటు అందించడం జరిగిందని, నేడు జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలతో పాటు రజకులు కూడా మోసపోవడం జరిగిందని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవ్వుతూ దుర్భర జీవనాన్ని సాగిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ బలహీన వర్గాలకు రాజకీయాలలో అధిక ప్రాధాన్యత ఇచ్చి వారికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత నందమూరి తారక రామారావుదని, గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు బీసీ వర్గాలను రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాలలోనూ ఎదిగే విధంగా ప్రోత్సహించడం జరిగిందని, నేడు వైసిపి పాలనలో బిసి లపై దాడులు, దౌర్జన్యాలు, విపరీతంగా పెరిగాయని, రజకుల సంక్షేమానికి రజకుల భవిష్యత్తు ప్రణాళికకు తెలుగుదేశం పార్టీ పునాది అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపసాల రామకృష్ణ మాట్లాడుతూ రజక కమ్యూనిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ అని, గత తెలుగుదేశం ప్రభుత్వం బీసీ వర్గాలకు అత్యున్నత పదవులు కల్పించి గౌరవించుకోవడం జరిగిందని, నేడు జగన్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ పేరుతో పదవుల కలిపించి వారికి కుర్చీలు కార్యాలయాలు కూడా లేకుండా చేసి బీసీ వర్గాలకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో ముగ్గుల్ల బాబురావు, గొలితు సత్యనారాయణ, నరం శ్రీనివాసరావు, అనకాపల్లి గణేష్ రావు, ర్యాలీ రాంబాబు, సీల అప్పలరాజు, చోడవరపు సత్యనారాయణ, వేల్పూరి వెంకటేష్, వాకలపూడి రాజు, సైనవరపు పెద్దబాబు, గంజివరపు సుబ్బారావు, కలిదిండి తాతారావు, పెద్దపూడి చంటిబాబు, కోదూరి సూరిబాబు, వేములపూడి వెంకటరమణ, కలిదిండి సురేష్, మల్లిపూడి వీరు, గదుల

ఓఎన్‌జిసి పనులతో వేటకు నష్టపోతున్న మత్యకారులను ఆదుకోవాలి

– త్వరలో కాకినాడలో రాష్ట్ర సదస్సు
– తాటిపాక మధు

కాకినాడ, మేజర్ న్యూస్ : ఇటీవల కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ఒఎన్జీసి గ్యాస్ వెలికితీత పనుల సందర్భంగా ఏటిమొగ తదితర గ్రామాల మత్యకారలకు నష్ట పరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని కాకినాడ జిల్లా అభివృద్ధి పోరాట కమిటీ చైర్మన్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రక టన విడుదల చేస్తూ మత్యకారులను ఆదుకోవాలని కాకినాడలో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆందోళన చేయడం అభినందనీయం అన్నారు. మంగళవారం ఇదే అంశంపై సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశము నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా ఏపీ ప్రజలు ముఖ్యంగా కాకినాడ ప్రజలు గ్యాస్‌పై ఉద్యమిస్తే గుజరాత్ తరహాలో ఇక్కడ కూడా అతి తక్కువ ధరకు కాకినాడ ప్రజలకు ఇంటి ంటింటికి గ్యాస్ సప్లయి చేయవచ్చని, పెట్రోల్ ధర అం దరికి అందుబాటలో వుంటుందని ఆయన అన్నారు. అది కార పార్టీ ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి గ్యాస్ పైప్ లను బ్లాక్ చేయాలని మధు తెలిపారు. దీనిపై హైకోర్టులో కూడా పిల్ వేస్తున్నామని దీనికి కాకినాడ జిల్లా అభివృద్ధి పోరాట కమిటీ ప్రణాళిక వేస్తుందని అన్నారు. సోమవారము జిల్లా కలెక్టర్‌ను అఖిల పక్షం కలుస్తుందని మధు అన్నారు. మార్చి రెండవ వారంలో దీనిపై కాకినాడలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని మధు అన్నారు.

జగనన్న విద్యా దీవెనతో రూ.28.84 కోట్ల లబ్ధి

– కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాలో 2023-24 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా మొత్తం 41,474 మంది విద్యార్థులకు రూ. 28.84 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని కలెక్టర్ డా. కృతికా శుక్లా వెల్లడించారు. 2023-24 మొదటి ఫేజ్ కి సంబంధించి జగనన్న విద్యా దీవెన ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృష్ణా జిల్లా పామర్రులో శుక్రవారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జగనన్న విద్యా దీవెన జిల్లాస్థాయి కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్‌లో జరిగింది.

ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి ప్రభాకర్, గాండ్ల, తెలిక కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యూరు వీరప్రసాద్, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ బిళ్లకుర్తి నాగమణి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు తదితరులతో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఫీజు మొత్తాన్ని జమచేసిన అనంతరం ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు అధికారులతో కలిసి ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం మెగా చెక్‌ను విద్యార్థులకు అందించి, శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రాధాన్యాన్ని గుర్తించి అనేక విప్లవాత్మక కార్యక్రమాలు, పథకాలను అమలుచేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఆర్థిక సమస్యలు పేద కుటుంబాల పిల్లల ఉన్నత చదువులకు అడ్డం కాకూడదనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన తదితర పథకాలను అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని కెరీర్ పరంగా ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.

జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు ఇచ్చేలా వారి తల్లుల ఖాతాల్లో నేరుగా ప్రభుత్వం జమచేస్తోందని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. జగనన్న విద్యా దీవెన పథకం కింద 2023-24, అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి కాకినాడ జిల్లాలో 37,136 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ముస్లిం మైనారిటీ, కాపు, క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.28.84 కోట్లు జమవుతున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి వై.వాణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎ.విజయశాంతి, వివిధ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు.

రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎం.పి. గీతా

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో సహ కారం అందిస్తానని కాకినాడ ఎంపీ వంగా గీత చెప్పారు. అమృతభారత్ పథకంలో భాగంగా సామర్లకోట రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపీ గీత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరాలను రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ అభివృద్ధికి తన వంతు కర్తవ్యంగా శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ గీత హామీ ఇచ్చారు. అనంతరం వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ఆమె విజయవాడ వెళ్ళారు.

గొల్లప్రోలులో ఘనంగా వంగా గీత జన్మదిన వేడుకలు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పట్టణంలో మెయిన్ రోడ్‌లో వైయస్సార్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం కాకినాడ ఎంపీ, పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథం జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైయస్సార్ పార్టీ నాయకుడు సోమిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వంగా గీతా విశ్వనాథం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సోమిశెట్టి రాంబాబు కేక్ కట్ చేసి టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం వైయస్సార్ పార్టీ శ్రేణులు నాయకులు వంగా గీత నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అలాగే అంబరాన్ని అంటే సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా జగనన్న వసతి దీవెన కింద రు.24.09 కొట్లు జమ

– కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా లో జగనన్న విద్యా దీవెన కింద 2023-24 ఏడాదికి సంబంధించి 31926 విద్యార్థులకి చెందిన 28730 తల్లుల ఖాతాలోకి రూ.24,09,39,718/-లు జగనన్న విద్యా దీవెన మొదటి విడత నిధులను విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చెయ్యడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత తెలియ చేశారు. శుక్రవారము రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా పామర్రు లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో విద్యార్థుల తల్లుల ఖాతాలో నేరుగా నగదు బదలీ (డిబిటి) చేశారు. స్థానిక కలక్టరేట్ లో నిర్వహించినా జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, గత ఏడాది 2022-23 నకు సంబంధించి జగనన్న విద్యా దీవెన కింద నాలుగు విడతల్లో రూ.92 కోట్ల 18 లక్షలు విద్యార్థుల తల్లుల జాయింట్ ఖాతాలో జమ చెయ్యడం జరిగిందన్నారు. చదువు పట్ల విద్యార్థులలో తల్లిదండ్రులలో అంకిత భావం కలుగ చేసేలా హాజరు శాతం విద్యా అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని అన్నారు.

నేడు 2023-24 ఏడాదికి సంబంధించి మొదటి విడతగా 31926 విద్యార్థులకి చెందిన28730తల్లుల ఖాతాలోకి రూ.24,09,39,718/-లు జగనన్న విద్యా దీవెన మొదటి విడత నిధులను విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో జమచెయ్యడంజరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంబందించి షెడ్యుల్ కులాలకు చెందిన 6506 మంది విద్యార్థులకు

చెందిన 5909 తల్లుల ఖాతాలో రూ.4,48,07,032 లు , షెడ్యూల్ తెగలకు చెందిన 177 మంది విద్యార్థులకు చెందిన 156 మంది తల్లుల ఖాతాలో రూ.10,37,877లు , వెనుక బడిన తరగతులకు చెందిన 14,050 మంది విద్యార్థులకు చెందిన 12,554 తల్లుల ఖాతాలో రూ.10,26,09,195లు, ఆర్థిక వెనుకబడిన తరగతులకు చెందిన 3583 మంది విద్యార్థులకు చెందిన 3,309 మంది తల్లుల ఖాతాలో రూ.3,43,01, 761లు , ముస్లిం మైనారిటీ లకి చెందిన 675 మంది విద్యార్థులకు చెందిన 610 మంది తల్లుల ఖాతాలో రూ.54, 24, 805లు,కాపులకు చెందిన 6,781 మంది విద్యార్థులకు చెందిన 6,409 మంది తల్లుల ఖాతాలో రూ.5,15,44,424లు, క్రిస్టియన్ మైనారిటీస్‌కి చెందిన 154 మంది విద్యార్థులకు చెందిన 153 మంది తల్లుల ఖాతాలో రూ.12,14,624లు మేర ప్రయోజనం కలిగించినట్లు తెలిపారు.

–లబ్ధిదారుల అభిప్రాయం ...లంక పాకలు, రంపచోడవరం, డిగ్రీ ఫస్ట్ ఇయర్ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థి, కుండ్ల క్రాంతి కుమార్ .... జగనన్న విద్యా దీవెన ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం నా చదువులకి ఎంతో ఉపయోగ పడుతోందని అన్నారు. 10 వ తరగతి చదివే సమయంలో అమ్మ ఒడి ఇవ్వడం జరిగిందని, నేడు డిగ్రీ కోర్సులు చేసేందుకు జగనన్న విద్యా దీవెన అందజేస్తూ జగనన్న ఎంతో మేలు చేకూరుస్తున్నారు. గతంలో ప్రభుత్వ స్కూల్స్‌లో ఎటువంటి సదుపాయాలు అందుబాటులో ఉండేవి కావని, కానీ నేడు జగనన్న వచ్చాకా నాడు నేడు కార్యక్రమం ద్వారా ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. స్కూల్స్‌లో కొత్త నిర్మాణాలు చేపట్టడం, ఉపాధ్యాయులను నియమించడం, మంచిగా బోధన పద్ధతులు అమలు చేస్తూ ఉన్నతమైన చదువులు చదివి విధంగా అన్నీ విధాల భరోసాగా నిలుస్తున్నారని తెలియ చేశారు. తాండవపల్లి, కోనసీమ జిల్లా, రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ మొదటి సంవత్సరం విద్యార్థి, గుత్తాల లక్ష్మి .... మాట్లాడుతూ, మాలాంటి పేద కుటుంబాల విద్యార్థులు జగనన్న విద్యా దీవెన పథకం వల్ల చదువుకో గలుగుతున్నట్లు తెలిపారు. నాలాగే ఎందరో పేద వర్గాల కు చెందిన వారు చదువు కోవడానికి విద్యా దీవెన ఎంతో మేలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మా తండ్రి వ్యవసాయం చేస్తున్నారు, వారికీ రైతు భరోసా కింద ఆర్థిక సహాయం అందడం, నా చెల్లికి అమ్మ ఒడి కింద రూ.15 వేలు జగనన్న జమ చెయ్యడం జరిగిందన్నారు. ఇటువంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్. సందీప్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎస్ జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ అధికారి పీ ఎస్ రమేశ్, వసతి గృహం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీలకి నిధులు విడుదల చేసి, కనీస సౌకర్యాలు కల్పించాలి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని గ్రామాల్లో తెలుగుదేశం నాయకులతో కలిసి 70 రోజులు ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలు తెలుసుకోవడానికి వెళ్ళినప్పుడు ప్రతీ గ్రామం లోను కనీస అవసరాలు అయిన త్రాగునీరు లేదని, రోడ్లు లేవని, డ్రైనేజీలు లేవని, పారిశుద్యం లేదని, వీధి దీపాలు లేవని, స్మశానంలో సరైన సదుపాయాలు లేవని, దోమలు ఎక్కువగా ఉన్నాయని ,వైద్య సౌకర్యం కల్పించాలని అదేవిదంగా పంచాయతీ నిధులు అన్యాక్రాంతం అయ్యాయని, వాటిపై సరైన దర్యాప్తు జరిపించి, దోషులకు శిక్షించాలని, వెంటనే పంచాయతీలకి నిధులు విడుదల చేసి, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జనసేన శ్రేణులు, టీడీపీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లాకి తెలుగుదేశంనాయకులు చప్పిడి వెంకటేశ్వరరావు, వి.వై. దాసు, సీతయ్య దొరలతో కలిసి కాకినాడ రూరల్ జనసేన, టీడీపీ పార్టీ ల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ వినతిపత్రం అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు మరియు తెలుగుదేశం నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని జీరో టు ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలు అందిరికీ పోలియో చుక్కలు వేయించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశం హాలులో పోలియో చుక్కలకు సంబంధించిన బ్యానర్లు ప్రాజెక్ట్ అధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ 0 టు 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో వ్యాధి రాకుండా ఈనెల మూడో తేది నుండి 5వ తేదీ వరకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏడు మండలాలలో జీరో టు ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించే విధంగా ఆదివారం రోజు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బూతుల్లో పోలియో చుక్కలు చిన్నపిల్లలకు వేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నాలుగో తేదీ నుండి ఐదో తేదీ వరకు ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతీ ఇంటికి వెళ్లి పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి రోజు ముఖ్యమైన ప్రాంతాల్లో అదేవిధంగా బస్టాండ్లలో ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏడు మండలాలలో 19,815 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసే లక్ష్యంతో 576 బూతులు, 72 రూట్లు, 25 మొబైల్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కల కార్యక్రమాన్ని చిన్నపిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జి.ప్రకాశం, వైద్యాధికారులు శిరీష,వినోద్‌కుమార్, ఎంపిహెచ్ఓ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సైతం ఇంగ్లీషు మీడియం విద్య - స్టాలిన్ బాబు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల వల్ల పేదలకు సైతం ఇంగ్లీషు మీడియం విద్య అందుతోందని, ముఖ్యంగా 16 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం వల్ల పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందుతోందని ఎస్.సి, ఎస్.టి మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు నేలపూడి స్టాలిన్ బాబు అన్నారు. గత ఎన్నికలలో టి.డి.పి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలు అయిన ఆయన వైకాపా లో చేరిన తర్వాత తొలిసారిగా అంబాజీపేటలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అర్హులైన పేదలకు దక్కుతుండటంతో, తాను ఆకర్షితుడై వైకాపాలో చేరానన్నారు. నవరత్నాల పథకం ద్వారా ముఖ్యమంత్రి పేదలకు అందిస్తున్న పథకాలు భారత దేశానికే తలమానికంగా నిలిచాయన్నారు. దళితుల ఆత్మగౌరవ ప్రతీక డాక్టర్ అంబేద్కర్ విగ్రహం విజయవాడలో నెలకొల్పడం దళిత వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. తొలుత పి.గన్నవరం నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి విప్పర్తి వేణుగోపాల్ మాట్లాడుతూ స్టాలిన్ బాబు లాంటి నాయకుడు ఎంతో గొప్ప నిర్ణయం తీసుకొని వైకాపాలో చేరడం వల్ల పార్టీకి మరింత బలోపేతం అవుతుంది అన్నారు. ఈ సమావేశంలో ఉభయగోదావరి జిల్లాల గ్రీవెన్సు కన్వీనర్ పేరి శ్రీను, జెడ్పిటిసి బూడిద వరలక్ష్మి, ఎం.పి.పి దొమ్మేటి వెంకటేశ్వరరావు, వైకాపా మండల అధ్యక్షుడు విత్తనాల శేఖర్, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్య మోహన్, ఎం.ఎం..శెట్టి, మైలే ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఈవిఎం, ఎన్నికల విధులపై శిక్షణ

అంబాజీపేట, మేజర్ న్యూస్ : మండలంలోని మహిళా ఉపాధ్యాయులందరికీ ఈవిఎం, ఎన్నికల విధులపై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు అయినవిల్లి తహసిల్దార్ ప్రమద్వర, మామిడికుదురు తహసిల్దార్ మేరీకమ్మ, అంబాజీపేట డిప్యూటీ తహసిల్దార్ నాగ పద్మలక్ష్మి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇబ్రహీం, మాస్టర్ ట్రైనీలుగా అంబాజీపేట ఎంఈఓ-1 కె.వెంకటేశ్వరరావు, అంబాజీపేట ఎంఈఓ-2 ఎం. ప్రకాష్ , మామిడికుదురు ఎంఈఓ లక్ష్మీనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు సాయిరామ్ హాజరయ్యారు.

బోటుక్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో బాబు రాజేంద్రప్రసాద్‌కు ఘనంగా నివాళి

కాకినాడ, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు బాబు రాజేంద్రప్రసాద్ సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి స్వాతంత్ర పోరాటంలో పలుమార్లు జైలు శిక్ష అనుభవించారని విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోటుక్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో బాబు రాజేంద్రప్రసాద్ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం భారత రాజ్యాంగ సభకు అధ్యక్షుడిగా సేవలు అందించారని అన్నారు. భారత రాజ్యాంగ రచనలో కూడా సభ్యుడిగా కొనసాగారని అన్నారు. మన దేశానికి తొలి రాష్ట్రపతిగా బాబు రాజేంద్రప్రసాద్ దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, రాజా, సత్యనారాయణ చౌదరి, నాగు తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ ఆహార పదార్థాలతో మంచి ఆరోగ్యం

– ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో సహజ సిద్ధంగా పండించే ఆర్గానిక్ ఆహార పదార్థాలు తింటే మంచి ఆరోగ్యంగా ఉంటారని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోర్ పేర్కొన్నారు. శుక్రవారం రంపచోడవరం మండలం పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో ఏజెన్సీ ఏడు మండలాలకు చెందిన మండల వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, గ్రామ సచివాలయాలకు చెందిన అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్లతో తాడిచెట్ల ద్వారా నీరా, తాటి బెల్లం, పనస పండ్లు, కర్ర పెండలం ద్వారా వివిధ రకాల ఆహార పదార్థాలు తయారీపై నిర్వహించిన సమావేశానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ తాడి చెట్ల వల్ల మానవాళికి అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఇకనుండి తాడిచెట్టు నుండి వచ్చే నీరా ఒక లీటర్ 25 రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని, అదేవిధంగా తాడి చెట్ల రైతులు కెవికెకు తీసుకువచ్చి ప్రతీరోజు సుమారు 500 లీటర్లు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వివిధ గ్రామాలలోని తాడిచెట్లు నుండి వచ్చే నీరా కొనుగోలు చేసే విధంగా ప్రణాళికలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన నీరాను కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన పరిశోధన కేంద్రం ప్లాంట్‌లో పూర్తిస్థాయిలో తయారుచేసిన తర్వాత ఎవరైనా ఆర్గానిక్ నీరా తాగితే మంచి ఆరోగ్యంగా ఉంటారన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఉద్యానవన పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో నీరా ద్వారా తాటి బెల్లం తయారు చేయడం జరుగుతుందన్నారు. తాటి బెల్లం మంచి ఆరోగ్యం ఇస్తుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో చాలామంది రక్తహీనతతో ఉన్నారని, ఇటువంటి ఆర్గానిక్ పదార్థాలు తింటే రక్తహీనత చాలా వరకు తగ్గుతుందని ఆయన తెలిపారు. పనస పండు, కర్ర పెండలం దుంపలతో వివిధ రకాల పదార్థాలు తయారుచేసి చెన్నై నుండి ఇతర దేశాలకు ఎక్స్ పోర్ట్ చేస్తున్నారని, అదేవిధంగా పనస పండు, కర్ర పెండలం దుంపలతో వివిధ రకాల పదార్థాలు పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో తయారు చేసుకోవచ్చని, అదేవిధంగా పనస పండ్లు, కర్ర పెండలం దుంపలు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులు తక్కువ రేటుతో కొనుగోలు చేసి మైదాన ప్రాంతంలో ఎక్కువ రేట్లకు అమ్మి ఎక్కువ లాభాలు పొందుతున్నారని, అదేవిధంగా ఈ ఉత్పత్తులకు ఏజెన్సీ ప్రాంతంలోనే ఎక్కువ రేట్లు వచ్చే విధంగా మండల వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన హార్టికల్చర్ అసిస్టెంట్లు, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు ఉత్పత్తిదారులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న గిరిజన యువతీ యువకులకు చిన్న చిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా సబ్సిడీపై ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరికైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ లలిత కామేశ్వరి, కె.వి.కె. సీనియర్ సైంటిస్టులు కె.రాజేంద్రప్రసాద్, పి.సి. వెంకయ్య, పిహెచ్ఓ కె.చిట్టిబాబు, ప్రాజెక్ట్ అగ్రికల్చరల్ అధికారి యల్.రాంబాబు, అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్లు సి.హెచ్.కె.వి. చౌదరి, యం.సావిత్రి, ఏడు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సచివాలయాల అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నీరా, తాటి బెల్లం తయారు చేసే ప్లాంట్‌ను మండల వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన హార్టికల్చర్ అసిస్టెంట్లు, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు సందర్శించడం జరిగింది.

టీడీపీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం

అమలాపురం,మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు శుక్రవారం మెట్ల రమణ బాబు గృహం వద్ద అమలాపురం అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి శంఖారావం సమావేశం నియోజకవర్గం ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడిన పార్టీ నాయకులు అందురు ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు మొదటి లిస్ట్‌లో పార్టీ టికెట్ రానందుకు తీవ్ర ఆవేదన మరియు నిరుత్సాహంతో ఉన్నామని, చంద్రబాబు వెంటనే అమలాపురం అసెంబ్లీ పార్టీ టికెట్‌ను ప్రకటించాలి అని ముక్తకంఠంతో అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంచార్జ్ ఆనందరావు మాట్లాడుతూ టికెట్ విషయంలో పార్టీ నేతలు అందరు అధినేత చంద్రబాబు ఆదేశాలకు కట్టుబడి ఉండాలి అని, అధిష్టానం ఆదేశాలను శిరసావహించాలి అని కోరారు. రాష్ట్ర టిడిపి కార్య నిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు మాట్లాడుతూ పార్టీ టికెట్ విషయంలో ఎవరూ నిరుత్సాహపడవద్దు అని, చంద్రబాబు మనకు తప్పక న్యాయం చేస్తారు అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీ ఆదేశాల ప్రకారం శంఖారావం ఇంటింటికి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్‌లను కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, పట్టణ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ, మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య, డెందుకూరి సత్తిబాబురాజు, అరిగేల నానాజీ, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి నల్ల స్వామి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ, జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అధికారి జయ వెంకటలక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రి రామస్వామి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి రాజులపూడి భీముడు, మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వేగిరాజు వెంకటరాజు, క్లస్టర్ ఇంచార్జ్ కడలి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి చింత శంకరమూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయ సూర్యనారాయణమూర్తి, నిమ్మకాయల చెల్లానాయుడు, రాష్ట్ర తెలుగు మహిళ కోఆర్డినేటర్ మాకిరెడ్డి పూర్ణిమ, మాజీ ఎంపీపీ బుర్ర ఈశ్వరరావు, జిల్లా అగ్నికుల క్షత్రియ అధ్యక్షులు లంకె భీమరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పాలమూరి ధర్మపల్, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, నియోజవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గెల్లా మీనా కుమారి, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరరావు, నియోజకవర్గ విభాగ అధ్యక్షులు కంకటల రాంబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు గోలకోటి చిన్న, పెద్దిరెడ్డి రాము, కాట్రూ కృష్ణ, ముత్యాల బాబి, నర్గాని శ్రీను, మండలిక సుబ్రహ్మణ్య శర్మ, కడియం సత్యనారాయణ, నడింపల్లి సుబ్రహ్మణ్య రాజు, మందా గెద్దయ్య, భాస్కర్లా రామకృష్ణ, కుంచె వెంకన్నబాబు, శెట్టిబత్తుల దింషాబాబు, ఒంటెద్దు బాబి, చిక్కం పెదబాబు, చీకట్ల ఏసుబాబు, చిక్కం కాసుబాబు, పోతుల నాగరాజు,నల్లసుబ్బారావు,దేవరపల్లివీరేష్‌కుమార్,కాసినబావి,తదుపరి సీనియర్ నాయకులుకార్యకర్తలు,తెలుగుదేశం కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలి

– మండల మహిళా సమావేశంలో బండారు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోలో భాగంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని నియోజకవర్గ టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని వాడపల్లి మహాలక్ష్మిరాజు కళ్యాణ మండపంలో జరిగిన మండలస్థాయి మహిళా సమావేశంలో బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పు అనేది మహిళలతోనే సాధ్యమని, కొత్తపేట నియోజకవర్గంలో కూడా మహిళలే మార్పు తీసుకొస్తారని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంది తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో డ్వాక్రా వంటి పథకాలతోనే అని గుర్తుచేశారు. మహాశక్తి పథకాలతో మహిళలను మరింతగా ఆర్థిక పురోగతి చెందేలా రాబోయే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. మహిళలంతా ప్రతి ఇంటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించి, తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకతను అందరికీ వివరించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండవ భద్రాద్రి శ్రీరామగిరిలో రామయ్య కళ్యాణం

- గిరిజన గ్రామాలలో భద్రాద్రి రామయ్య కళ్యాణాలు
- ప్రచార రథం ద్వారా భద్రాద్రి రామయ్య దర్శనం
- అంగరంగ వైభవంగా నిర్వహించనున్న స్వామివారి కళ్యాణం

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రెండోవ భద్రాద్రిగా పేరుగాంచిన, శభరీ గోదావరి జీవనదుల సంగమ తీరంలో, శ్రీరామగిరి గ్రామం వద్ద కొండపై వేలసిన శ్రీ సుందర సీతారామ స్వామి దేవాలయం వద్ద భద్రాద్రి కొత్తగూడెంజిల్లా, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి, వారి దేవస్థానం వారు హిందూధర్మ ప్రచారములో భాగంగా ఈనెల3 వ తారీకు ఆదివారంనాడు స్వామివారి కళ్యణోత్సవాన్ని నిర్వహిస్తు న్నారని, శ్రీరామగిరి ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషో త్తమా చ్యర్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిందూధర్మ ప్రచారంలోభాగంగా భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం వారి ఆధ్వర్యంలో గిరిజన గ్రామా

సచివాలయం సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలి

– ఎంపిపి యిళ్ళ శేషగిరిరావు

అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందికి ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి యిళ్ళ శేషగిరిరావు మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సచివాలయం సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, ఉదయం సాయంత్రం హాజరు వేసి ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డ్స్ పంపిణీ త్వరగా పూర్తి చేయాలని, పింఛన్లు నూరు శాతం పూర్తి చేయాలని, పాల వెల్లువ పథకం అమలుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిపి యిళ్ళ శేషగిరిరావు, ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వి.ఎస్.ఎం. కాలేజీలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో సుధాసాగర్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై సంబంధిత శాఖా అధికారులతో మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో రామచంద్రపురం డివిజనల్ అధికారి సుధాసాగర్ స్థానిక వి.ఎస్.ఎం. కాలేజ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భద్రతాపరంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయవలసిన ముందస్తు ఏర్పాట్లులో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ దొర రాజు, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ లకు ఆర్డీవో సుధాసాగర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది మరియు వి.ఎస్.ఎం. కాలేజ్ మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

2500 కోట్ల చీటింగ్ చేసిన జగన్‌కి వ్యతిరేకంగా భవననిర్మాణ కార్మికుల ధర్నా

– భవననిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు పథకాలు కొనసాగించాలని నినాదాలు
– 2019 నుండి భవననిర్మాణ కార్మికులకు జగన్ ప్రభుత్వం సంక్షేమం ఏమిటో చెప్పాలని సవాలు

కాకినాడ, మేజర్ న్యూస్ : భవననిర్మాణ రంగంలో పనిచేసే 53 రకాల వృత్తుల కార్మికులు 25 లక్షల కుటుంబాలకు జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల నుండి అన్యాయం చేస్తున్నాడని, కార్మికులు దాచుకున్న సొమ్ము 2500 కోట్లు అక్రమంగా చట్ట విరుద్ధంగా తరలించారని, 2019 నుంచి నష్టపరిహారాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణం చెల్లించాలని, సంక్షేమ పథకాలను నిలుపుదలచేస్తూ ఇచ్చిన 1214 సర్కులర్ మెమోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ధర్నాచౌక్ నుండి ర్యాలీగా వచ్చి కాకినాడ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసులకు, కార్మికులకు మధ్య తోపులాట జరిగింది. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందుతున్న నిర్మాణరంగ

కార్మికులు దాచుకున్న లేబర్ సెస్ నిధులను జగన్ ప్రభుత్వం పవర్ కార్పొరేషన్ పేరుతో తరలించుకుపోయి సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా, సంక్షేమ చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా కార్మికుల, కూలీల సొమ్ము కాజేసి చీటింగ్ చేసారని విమర్శించారు. కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేయాలని స్వయానా ముఖ్యమంత్రి జగన్ 1214 మెమో ద్వారా ఆదేశించడంతో సహజ, ప్రమాద మరణాలలో గాయపడిన, చనిపోయిన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరగడంతో క్రీడాయ్ సంస్థలో బిల్డర్లు సైతం నిర్మాణాలు నిలుపుదల చేయడంతో పనులు దొరక్క ఇతర రాష్ట్రాలకు వలసలు పోవాల్సినటువంటి పరిస్థితులకు జగన్ ప్రభుత్వమే కారణమన్నారు. 2019 నుండి జగన్ ప్రభుత్వం భవననిర్మాణ కార్మికులకు చేసిన సంక్షేమం ఏమిటో చెప్పాలని సవాలు విసిరారు. మానవత్వం లేకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడిన జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ మద్దతు తెలిపుతూ, అధికారంలోకి రాగానే 100 రోజుల్లో సంక్షేమబోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు చేర్చాలని సంఘం నాయకత్వం సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చింతల సత్యనారాయణ, కిర్లంపూడి భవన్ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జీవ, బోరా సత్తిబాబు, కార్పెంటర్ల సంఘం నాయకులు చక్రం, తాపీ మెస్త్రీల సంఘం నాయకులు చికట్ల సాంబశివ, కరప భవన నిర్మాణ సంఘం నాయకులు సురేష్, చేబ్రోలు వెంకటరమణ, నందేశ్వరరావు, కరణం విశ్వనాథం, కుంచే చిన్న, శివయ్య, జట్ల రెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, దారపురెడ్డి క్రాంతి, వర్కింగ్ కమిటీ సభ్యులు నక్కెళ్ల శ్రీను, షేక్ పద్మ, నర్ల ఈశ్వరి, టి.రాజా, మెడిశెట్టి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎగుమతి కూలి రేట్లు పెంచాలని బేవరేజ్ హమాలిస్ అర్ధ నగ్న ప్రదర్శన

సామర్లకోట, మేజర్ న్యూస్ : పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి కూలి రేట్లు పెంచాలని బేవరేజ్ హమాలిస్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఈరొజు సామర్లకోట బేవరేజ్ డిపో దగ్గర హమాలీలు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి. కొండలరావు మాట్లాడుతూ గత సంవత్సరం 2023 అక్టోబర్ నెలతో ఎగుమతి రేట్లు కు సంబంధించి అగ్రిమెంట్ ముగిసిందిని.నవంబర్ నుండి రేట్లు పెంచి నూతన ఒప్పందం అమలు చేయవలసి వుందని అన్నారు. ఎం.డి గారిని నాలుగు సార్లు కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎన్ని సార్లు కలసి మాట్లాడిన కాంట్రక్టర్ ను పిలిపించి చర్చలు జరిపుతాము అని మూడు నెలలు నుండి కాలయాపన చేస్తూ వస్తున్నారని అన్నారు. ఒక ప్రక్క నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయని. ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంటు చార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి ఈ పరిస్థితిలో రోజూ వచ్చు కూలితో హమాలీ కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే కార్పొరేషన్ యాజమాన్యం కాంట్రాక్టర్ ను పిలిపించి వేతన ఒప్పందం అమలు చేయాలని లేని పక్షంలో సమ్మె లోకి వెళ్ళవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు బి. ఆదినారాయణ, వి. అప్పలరాజు హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజప్ప సమక్షంలో తెదేపాలో చేరిన మాజీ కౌన్సిలర్లు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మున్సిపాలిటీ లోని మాజీ కౌన్సిలర్ లు తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం పెద్దాపురం ఎమ్మెల్యే, తెదేపా అభ్యర్థి అయిన నిమ్మకాయల చిన రాజప్ప సమక్షంలో మాజీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సప్పా సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ గండ్రెటి సూర్య కుమారి లు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చిన రాజప్ప పార్టీ కండువాలను వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, పార్టీ నాయకులు అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, కంటే జగదీశ్, నిమ్మకాయల కిరణ్, తాతపూడి అరుణ్ వంశీ, గోల్తి సత్యనారాయణ గండ్రేటి రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మీడియట్ పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంత వాతావరణంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. కాకినాడ జిల్లాకి సంబంధించి సుమారు 59 పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేసినట్లు ఇంటర్ బోర్డు అధికారి నూకరాజు పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 22,059 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రాసే వారిలో ఉన్నారన్నారు.శనివారం నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు సంబందించి 22,120 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు విద్యశాఖ అధికారి పేర్కొన్నారు. కాగా సామర్లకోట జూనియర్ కళాశాలలో ప్రథమ ఇంటర్ కు చెంది 620 మంది విద్యార్థుల హాజరుకు గాను 597మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని 23 మంది అబ్సెంట్ కావడం జరిగింది.ప్రగతి జూనియర్. కళాశాలలో వివిధ కళాశాల నుండి విచ్చేసిన 415 మంది విద్యార్థిని విద్యార్థులను అలాట్మేట్ చేసినట్లు ప్రిన్సిపాల్ నాగబాబు, ఎ. వో రమా సత్యారాయణ లు తెలిపారు.కాగా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకి అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను జారీ చేశారు.

మాస్ కాపీయింగ్‌కి పాల్పడితే సహించేది లేదు

– సీఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : విద్యార్థులు మాస్ కాపీయింగ్ కి పాల్పడితే సహించేది లేదని సీఐ సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారంరాజవొమ్మంగి ఏ పి టి డబ్లయు ఆర్ జూనియర్ కాలేజీ ఇంటర్మీడియట్ పరిక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి,కాలేజీ యాజమన్యానికి తగు సూచనలు చేశారు. 100 మీటర్ల దూరంలో ఉన్న జిరాక్స్ షాపులు అన్ని మూసివేయాలని,విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉండకూడదని, ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకూడదని ఇన్విజీలెటర్ లకు సూచించారు.325మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 13మంది హాజరు కాలేదని డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఈశ్వర ప్రసాద్ తెలిపారు.తెలుగు పేపర్ 1కు 305మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 292మంది విద్యార్థులు పరిక్ష వ్రాశారన్నారు. ఒకేషనల్ 20మందికి 20మంది విద్యార్థులు హాజరైయ్యారన్నారు.ఈ కార్యక్రమంలోఎస్ ఐ వెంకయ్య, డీటీ సత్యనారాయణ వున్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో బిసిడిఈ కార్యక్రమాలపై అవగాహన

– మానసిక ప్రశాంతతకు మార్గం సంఘ సేవ
– ప్రొఫెసర్ జగన్మోహన్ రెడ్డి

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో బి సి డి ఈ (బోర్డు అఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్) విభాగం చేయవలసిన సేవా కార్యక్రమాలపై అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో బోర్డు అఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలలో ముందు ఉంటారని ఎన్ఎస్ఎస్ , యూత్ రెడ్ క్రాస్ వింగ్, రోటరాక్ట్ క్లబ్, యు బి ఎ వంటి విభాగాల ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బి సి డి ఈ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ బి సి డి ఈ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బి సి డి ఈ వాలంటీర్లు పరిసర ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పరీక్షా కాలంలో పాఠశాల విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేయిస్తూ వారికి సహకరించాలని అన్నారు. సంఘ సేవ ద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని తెలిపారు. కళాశాల బి సి డి ఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలుసుకుని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్, బి సి డి ఈ కోఆర్డినేటర్ టీ తేజేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎల్ దివాకర్ రావు, బి సి డి ఈ క్యాంపస్ అంబాసిడర్స్ ఆట్ల సత్య కళా మేఘన, ఎం కళ్యాణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

అమలాపురం, మేజర్ న్యూస్ : విద్యార్థులకు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అందించేందుకే ఆదిత్య విద్యా సంస్థ ఎనలేని కృషి చేస్తుందని అమలాపురం కామనగరువు ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ రామప్రసాద్ చెప్పారు. శుక్రవారం ఆదిత్యలో అకడమిక్ ఫెయిర్ అవిన్యా –2024 ది కల్చరల్ ఎక్స్‌పో ప్రిన్సిపాల్ రామప్రసాద్ అధ్యక్షతన అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థి విజ్ఞాన్ మంథన్ స్టేట్ కోఆర్డినేటర్ పి.వి.ఎల్.ఎన్. శ్రీరామ్ మరియు సీనియర్ ఫిజిక్స్ ఫాకల్టీ జడ్పీ హైస్కూల్ గొల్లవిల్లి ఏ.వి.రామకృష్ణ లు విచ్చేసారు. తొలుత ముఖ్య అతిథులు చేతులమీదుగా జ్యోతిప్రజ్వలన కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ రామప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ డే యొక్క విశిష్టతను మరియు అకడమిక్ ఫెయిర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిదులు శ్రీరామ్ విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన వలన కలిగే ఉపయోగాలను తెలియజేస్తూ ప్రశ్నించడమే సైన్స్ యొక్క ఆవిర్భావానికి కారణమని, సైన్స్‌ను ఎంత అర్థం చేసుకున్నప్పటికీ ఇంకా తెలుసుకోవాల్సింది చాలా ఉంటుందనీ అన్నారు. మరొక విశిష్ట అతిథి రామకృష్ణ జాతీయ సైన్స్ దినోత్సవం ఆవిర్భావం మరియు సర్ సి.వి.రామన్ రూపొందించిన రామన్ ఎఫెక్ట్ యొక్క ఉపయోగాలను విద్యార్థులకు విశదీకరించారు. తరువాత విశిష్ట అతిథుల చేతులమీదుగా అకాడమిక్ ఫెయిర్ అవిన్యా–2024 ప్రారంభించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో మొత్తం 224 ప్రాజెక్ట్స్ విద్యార్థులు ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ చలపతిరావు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

జగన్ ప్రభుత్వంలోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

అమలాపురం,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోందని అమలాపురం పార్లమెంటు సభ్యులు చింతా అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జగనన్న విద్యా దీవెన పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృష్ణాజిల్లా పామర్రు లో బహిరంగ సమావేశం నిర్వహించి ప్రసంగించిన అనంతరం బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్లోకి జగనన్న విద్యా దీవెన సొమ్ములు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లైవ్ లింక్ ద్వారా అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, పి.గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులు వీక్షించారు. తదనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించిన లబ్ధిదారులకు మెగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా అమలాపురం పార్లమెంటు సభ్యులు చింతా అనురాధ మాట్లాడుతూ ప్రతి కుటుంబం కూడా సామాజికంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం అసలైన అభివృద్ధి సాధించినట్టు అవుతుందని.. అది కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని నమ్మి రాష్ట్ర ప్రభుత్వం విద్య మీద ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఆ దిశగా రాష్ట్రంలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించవలసిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి జగనన్న విద్యా దీవెన కింద నిధులు తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లోకి ప్రభుత్వం నేరుగా జమ చేయడం జరుగుతొందన్నారు. విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని తెలిపారు. జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద నాడు నేడు కింద పాఠశాలల రూపురేఖలను మార్చడం, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ఎనిమిదో తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజుస్ కంటెంట్‌తో కూడిన ట్యాబులు అందించడం తదితర పథకాల ద్వారా ప్రాథమిక విద్యను ప్రోత్సహిస్తాందని.. ఉన్నత విద్యలో జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన తదితర పథకాలు అమలు చేస్తూ విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ మాట్లాడుతూ అక్టోబర్ –డిసెంబర్, 2023 త్రైమాసికానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 33,502 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.25,80,31,958 లను జగనన్న విద్యా దీవెన పథకం కింద తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్ లోకి రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేశారన్నారు. తల్లులు విద్యార్థుల ఖాతాల్లోకి జమ అయిన నిధులను వారం, పది రోజుల లోపు కాలేజీలకు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పి.గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, జిల్లా వక్స్ బోర్డు చైర్మన్ అబ్దుల్ ఖాదర్, హితకారిణి సమాజం చైర్ పర్సన్ కాశీ బాల ముని కుమారి, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ లు పందిరి శ్రీ హరి రామ్ గోపాల్, జి.సంపత్‌రావు, అల్లవరం ఎంపీటీసీ పి.రాజేశ్వరి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జ్యోతిలక్ష్మి దేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వై.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బొడ్డు దేవికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం

జగ్గంపేట, మేజర్ న్యూస్ : నీలాద్రి రావు పేట గ్రామానికి చెందిన బొడ్డు స్వామి, దేవి దంపతుల కుమార్తె బొడ్డు తాన్విక కి ఆరోగ్యం నిమిత్తం 90 వేల రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కును శుక్రవారం జగ్గంపేట ఎంపీడీవో ఆఫీసులో మాజీ మంత్రివర్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, ఎంపీపీ చలగల దొరబాబు, నీలాద్రి రావు పేట సర్పంచ్ సురేష్ బాబు చేతుల మీదుగా ఈ చెక్కును బొడ్డు తాన్విక తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం, అత్తులూరి సాయిబాబు, వైసిపి నాయకులు మట్ట బాపిరాజు, నక్క వెంకటేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

గెలుపు మాదే

– జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : జనసేన, తెలుగుదేశం పార్టీ కూటమి గెలుపు బావుటా ఖాయమని,మన్యంరంపచోడవరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గెలుపు 100% తధ్యమని జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ తెలియజేశారు. శుక్రవారం మహిళా అధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన జనసేన పార్టీ కార్యాలయ ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పట్టుదలతో పనిచేయాలని సూచించారు.పవన్ కళ్యాణ్, ఏర్పాటు చేసిన కూటమి పవర్లోకి వస్తే(జనసేన,తెలుగుదేశం)పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని, ఆయన అన్నారు."ఓటు ట్రాన్స్ఫర్"పర్ఫెక్ట్ గా జరిగితే గెలుపు పెద్ద విశేషం కాదని,మెజారిటీ కోసం ప్రతీ కార్యకర్త సైనికులుగా పనిచేయాలని కోరారు.ఓటు వేసేముందు "బూత్లోకి వెళ్లి" పోలవరం నిర్వాసితుల గురించి ఆలోచన చేయాలని కోరారు. ఆర్%ఉ%ఆర్,భూములకు డబ్బులు, పునరావాసం, మనకు ఎవరిపై నమ్మకంఉందో గుర్తించి,ఓటుని, వేయాలని సూచించారు. జనసేన,తెలుగుదేశం కూటమికి ఓటు వేస్తే పోలవరం నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని,ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ ఐదేళ్లలో కనీసం ఒక్క కుటుంబానికైనా పోలవరం డబ్బులు ఇచ్చారా!అని ఆయన ప్రశ్నించారు. జనసేన,తెలుగుదేశం, పవన్ కళ్యాణ్, నారాచంద్ర బాబునాయుడు, గ్యారంటీగా పోలవరం నిర్వాసితులను ఆదుకుంటారని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ప్రాంతంపై నారా చంద్రబాబునాయుడుకి మంచి అవగాహన ఉందని తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.రాష్ట్ర భవిష్యత్ కోసం,కూటమి గెలవాలి.ఉద్యోగం రావాలంటే కూటమి రావాలి.ఉపాధి అవకాశాలు కోసం కూటమిని గెలిపించుకోవాలి. అభివృద్ధి కావాలంటే కూటమి రావాలి.యువత చేతుల్లో రాష్ట్ర భవిష్యత్ ఉందని,మార్పుకోసం పోరాడాలని పిలుపునిచ్చారు.వరదలు వస్తే ఉల్లిపాయలు,కందిపప్పు,నూనె,కుళ్ళిన టమాటాలు,ఇదేనా వరద బాధితులను ఆదుకోవడం అంటే!అని ఆయన ప్రశ్నించారు. భయంతో బతుకుతున్నామని,కనీసం స్పందించలేదని ఆయన గుర్తుచేశారు.ఇప్పటికైనాఆలోచన చేయండీ,"ఓటు"మీజీవితాన్నే మార్చేస్తుంది.మార్పే మన ముందున్న లక్ష్యమని ఆయన కార్యకర్తలకు సూచించారు.

ప్రముఖుల కలిసిన ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట,మేజర్న్యూస్ : పెద్దాపురం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప పలువురు ప్రముఖులను కలసి మద్దతు కోరారు. శుక్రవారం ఆయన సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలోని శ్రీ వెంకట రామ ఆయిల్ మిల్లు నేమాని సుబ్బారావు, మహేష్ కుటుంబాలను కలసి రానున్న ఎన్నికల్లో ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. అనంతరం సామర్లకోట పట్టణం లోని డా. యార్లగడ్డ సత్యనారాయణ, బిక్కిన సాయి, తదితర ప్రముఖుల కుటుంబాలను మద్దతు కోరారు.ఈ కార్యక్

ఉచిత గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ చేసిన జడ్పీటీసీ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి ఉజ్వల పథకం క్రింద ఉచిత గ్యాస్ కనెక్షన్స్‌ను జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ చేతుల మీదుగా వారి స్వగృహంలో పంపిణీ చేశారు. ఈ పథకం క్రింద పంపిణీ చేసే కనెక్షన్స్ కు ప్రభుత్వం నుండి సబ్సిడీ అందించడం జరుగుతుంది అని తెలియజేసారు. ఈ పథకం క్రింద 82 ఉచిత కనెక్షన్స్ అందించడం జరిగిందని, గ్యాస్ సదుపాయం లేని నిరుపేదలు ఈ పథకం క్రింద అర్జీ పెట్టుకుంటే వారికి కూడా అందిస్తామని బిందుమాధవి రఘురామ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్, గొల్లపల్లి శ్రీను,చెరుకూరి జయరాజ్,జగ్గంపేట మండలం సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు,జగ్గంపేట వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎస్ఇ హరిప్రసాద్ బాబుకి ఘన వీడ్కోలు

కాకినాడ, మేజర్ న్యూస్ : బదిలీపై అనంతపురం జిల్లా జాతీయ రహదారులకు పర్యవేక్షణ ఇంజనీర్‌గా వెళుతున్న కాకినాడ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రోడ్లు భవనాల శాఖ పర్యవేక్షణ ఇంజనీర్ కే.హరిప్రసాద్ బాబుకు ఆ శాఖ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం రాత్రి కాకినాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో హరిప్రసాద్ బాబుకు వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో హరిప్రసాద్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బదిలీపై వెళ్తున్న ఆయన మూడేళ్ల పాటు కాకినాడలో విధులు నిర్వహించి ఉద్యోగులందరికీ క్రమశిక్షణగా ఉంటూ ప్రతీ పనిని క్షుణ్ణంగా హరిప్రసాద్ పరిశీలించేవారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పుష్పగుచ్చాలు అందించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖకు చెందిన ఇఇలు, డీఇలు, ఎఇలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రం పరిశీలన

- పోలింగ్ మెటీరియల్ తరలింపు రోడ్ మ్యాప్‌పై దిశా నిర్దేశం
- రిసెప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను తనిఖీ చేసిన కలక్టర్ , ఎస్పీ

రాజానగరం, మేజర్ న్యూస్ : నన్నయ్య యూనివర్సిటీ ప్రాంగణంలో రిసెప్షన్ కేంద్రాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ వారీగా స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాలనీ స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫార్మ్స్ భద్రపరిచడం కోసం అవసరమైన అన్ని చర్యలు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని కలక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత తెలియ చేశారు. శుక్రవారం ఉదయం నన్నయ్య యూనివర్సిటీ లో జిల్లా ఎస్పీ పి. జగదీష్, నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల అధికారులతో కలిసి కలెక్టర్ ముందస్తు ఏర్పాట్లను , రోడ్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత సూచనలు చేస్తూ , ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు పోలింగ్ జరిగిన అనంతరం ఏడు నియోజక వర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్స్ అత్యంత భద్రతా మధ్య నన్నయ్య యూనివర్సిటీ తీసుకుని వొచ్చి, ఆయా నియోజక వర్గాలకు కేటాయించినా స్ట్రాంగ్ రూమ్ లకి చేర్చడం జరుగుతుందనీ , ఆమేరకు రిటర్నింగ్ అధికారులు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ యూనిట్స్ తీసుకుని, కౌంటింగ్ జరిపే రోజు వరకూ ఏ ఏ పనులు చేపట్టాలి అనే అంశాలపై రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకొని, ట్రైల్ నిర్వహించాల్సి ఉంటుందని మాధవీలత పేర్కొన్నారు. రిసెప్షన్ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూమ్ కు అక్కడి నుంచి కౌంటింగ్ జరిపే రోజున నియోజక వర్గం కౌంటింగ్ కేంద్రానికి, తదుపరి తిరిగి స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవడం పై నివేదిక అందచేయాలని ఆదేశించారు. తదుపరి ఏడు నియోజక వర్గాల కు చెందిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం, ఏ జిల్లా ఎస్పి పి. జగదీష్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు మూడెంచెల భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపి రూట్ మ్యాప్ పై వివరాలను అందచేశారు. నియోజక వర్గాల వారీగా ఓటింగ్ పూర్తి అయినా తరువాత రూట్ వారీగా ఏ ఏ నియోజక వర్గాల కి చెందిన బస్సులు బయలు దేరే సమయం, చేరే సమయం, రిసెప్షన్ కేంద్రం లో అందచేత, అక్కడి నుంచి యూనివర్శిటీ క్యాంపస్‌లో స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లు పై జిల్లా ఎన్నికల అధికారి సూచనలు చేయటం జరిగింది. కలెక్టర్ వెంట రాజమండ్రీ రూరల్ ఆర్వో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, రాజమండ్రీ అర్బన్ ఆర్వో మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, కొవ్వూరు ఆర్వో , సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ , డి ఆర్వో జి. నరసింహులు, రాజానగరం ఆర్వో ఆర్డీఓ ఏ. చైత్ర వర్షిణి, అనపర్తి ఆర్వో ఎమ్. మాధురి, గోపాలపురం – ఓఎన్జీసి ఎస్.డి.సి కె ఎల్ శివజ్యోతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గెయిల్ (ఐ) లిమిటెడ్) అనపర్తి ఆర్వో – ఎమ్. మాధురి ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పి ఐ పి ఆర్ ఎమ్ సి యూనిట్–, కొవ్వూరు నిడదవోలు ఆర్వో – ఆర్ వి రమణా నాయక్, కె ఆర్ ఆర్ సీ ఎస్ డి సి – ఆర్. కృష్ణా నాయక్ , ఎస్ బి డి ఎస్పి డీ. ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకం

జగ్గంపేట, మేజర్ న్యూస్ : నెహ్రూ యువ కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫ్ఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెట్ ఆఫ్ ఇండియా – తూర్పుగోదావరి జిల్లా అధ్వర్యం లో మాక్ యూత్ పార్లమెంట్ గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కాలేజీలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.డి.ధనరాజు యువతను ఉద్దేసించి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత కీలకం వారు సమాజం లో రాజకీయ, ఆర్థిక, వృత్తి పరంగా అభివృద్ధి చెందాలి అని యువత కేంద్ర ప్రభుత్వ క్రీడలు వ్యవహారల మంత్రిత్వ శాఖ లో మై భారత్ అందరు రిజిస్ట్రేషన్ కావాలి అని సూచించారు. జిల్లా యువజన అధికారి దూలం కిషోర్ యువతకు ఇది మంచి అవకాశం వారిలో దాగి ఉన్న వ్యక్తిత్వ వికాశానికీ ఉపయోగ పడుతోంది అని సూచించారు. షేక్ మీరా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కార్యక్రమం ని పర్యవేక్షించారు.ఉత్తమ స్పీకర్ గా షెకినా, ఉత్తమ ట్రబుల్షూటర్ కె. లక్ష్మీ లాలిత్య,ఉత్తమ కాన్షియస్‌నెస్ ప్రేమ్ సాయి చరణ్, బెస్ట్ రైజింగ్ స్టార్పార్లమెంటరీ వ్యవహారాలుగా యతీష్, ఉత్తమ ప్రశ్నకర్తగా పి. ప్రదీప్ నిలిచారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ పి.ఓ మరియు కళాశాల విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అంతరజిల్లాల చెక్‌పోస్టుల పరిశీలించిన ఎస్పీ

- అనుక్షణ పటిష్ఠమైన నిఘా
- అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

గోపాలపురం, మేజర్ న్యూస్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు చోట్ల అంతరజిల్లాల చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, 24గంటల పాటు తనిఖీలు చేపట్టేలా పటిష్ఠమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి.జగదీష్ అన్నారు. గోపాలపురం మండలంలోని జగన్నాధపురం శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం నియోజకవర్గ నామినేషన్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఏర్పాట్లపై ఆదా తీశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై స్పష్టమైన అవగాహన ఉండాలని చెప్పారు. త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ సూచించిన అన్ని ఏర్పాట్లను పూర్తిచెయ్యాలని ఆదేశించారు. పోలీసులు కూడా నిఘాను పెంచాలని సూచించారు. ఆయనతో పాటు గోపాలపురం ఎస్సై కె.సతీష్ కుమార్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ ఐదేళ్లు ఏం చేశారు..?

–ఓటు అడిగే హక్కు మీకు ఉందా..? –సి.పి.ఎం.పార్టీ

వి.ఆర్. పురం, మేజర్ న్యూస్ : ఈ ఐదేళ్లు ఏం చేశారు. ఓటు అడిగే హక్కు అధికార పార్టీ, నాయకులకు ఉందా..!అని సి.పి.ఎం.పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంతెన సీతారాం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం రేఖపల్లిలోని పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు పంకు సత్తిబాబు అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశంనిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా సి.పి.ఎం,పార్టీ,మండలశ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.ప్రతీ సబ్యుడు ఎన్నికల బూత్ ఏజెంటు, పార్టీ విధించే నిర్దిష్ట లక్ష్యాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా నియమించినా ఈనియోజకవర్గంలో అసెంబ్లీ స్థానాన్ని కైవశం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.రంపచోడవరం నియోజకవర్గ ప్రజలందరూ మనకు మద్దతుగా ఉన్నారని సి.పి.ఎం,పార్టీ సత్తా చాటాలని ఆయన కోరారు. ప్రతీ ఓటును సి.పి.ఎం,పార్టీ గెలుపు కోసం ఆయుధంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు.నాయకులు, కార్యకర్తలు,పార్టీ సబ్యులు అందరూ,ఈరెండు నెలలు పార్టీ గెలుపుకు తీవ్రంగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఈముంపు మండలాలలో ప్రధాన సమస్య పోలవరం సమస్య నిర్వాసితుల పరిహార సమస్య ప్రతీసారి కప్పదాటు వ్యవహారం,మాయ మాటలు,వ్యవహరిస్తున్న తీరును, ప్రభుత్వ వ్యవహారశైలిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విధానాలు ఎండకట్టాలని,ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. వేలకోట్ల రూపాయలు, కేంద్రప్రభుత్వందగ్గర తీసుకొని ఇప్పటివరకు నిర్వాసితులకు ఎంత మందికి పరిహారంఇచ్చారో చెప్పాలని,ఆయనడిమాండ్ చేశారు.రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ ఈ మడమతిప్పని,మాట తప్పని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని నాశనం చేశారని,ఆరోపించారు. భూములకు ఐదు లక్షలు ఇస్తానని, ఆర్ %ఉ% ఆర్ ప్యాకేజీ 10 లక్షలు ఇస్తామని చెప్పి! ఇప్పటివరకు దిక్కులేదని నిర్వాసితులను ఓటు అడిగే హక్కు మీకు ఉందా! అని ఆయన ప్రశ్నించారు. సిగ్గు లేకుండా ఏలా నియోజకవర్గ వాహన యాత్రలోప్రజల్లోకి వస్తారని ఆయన ప్రశ్నించారు. ఓటర్లనుభయ భ్రాంతులకు గురిచేస్తే,నిర్వాసితులకు తరుపున నిలబడి పోరాడేది! సి.పి.ఎం,పార్టీ అని ఆయన భరోసా ఇచ్చారు. అందుకే ప్రజలు ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. పోలవరం గురించి సి.పి.ఎం, పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఉంటే దీనిపైన పోరాడి సాధిస్తారని నిర్వాసితులకు, న్యాయంజరుతుందని అన్నారు. గ్రామ, గ్రామనా, ప్రజలకు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలనుఎండకట్టలని, నిర్వాసితులకు ప్రభుత్వం చేస్తున్న అన్యాయానికి తగిన బుద్ధి చెప్పాలని,ఆయన కోరారు . నిర్వాసితులకు పరిహారంఇస్తాం,ఇస్తాం,అంటూ మోసం చేశారని ఆయన విమర్శించారు. ఐదేళ్లుగడచినా అతీగతీలేదని విమర్శించారు. 41.కాంటూరులో కలిపి నిర్వాసితులకు జరిగిన మేలు ఏమిటో చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లాకమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం. చిన్నబాబు,సీనియర్ నాయకులు పంకుసత్తిబాబు, కుంజ నాగిరెడ్డి, వడ్లది రమేష్,తోడం రాజు,పులి సంతోష్ కుమార్, తుర్రం.బాబురావు, గూటాల శ్రీనివాసరావు, కారం. సుందరయ్య,సీనియర్ కమ్మచిచ్చు సత్యనారాయణ, సీనియర్ నాయకులు సిహెచ్. సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రి మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రత్యేక సేవా శిబిరం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రత్నంపేట స్లమ్ ఏరియాలో ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక సేవా శిబిరం ఏర్పాటుచేసి ఏడు రోజులు వివిధ సేవ కార్యక్రమాలను ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ అనసూరి పద్మలత, కళాశాల చైర్మన్ టి.కె. విశ్వేశ్వర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య లతో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అనసూరి పద్మలత కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 వాలంటీర్లతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం, మలమూత్ర విసర్జన చేయడం మంచిది కాదని అలా చేయడం వల్ల అందులో ఉన్న సూక్ష్మ క్రిములు ఆరోగ్యకరమైన వ్యక్తులకు చేరి వారి ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తాయని అందువలన బహిరంగంగా ఉమ్మి వేయడం కానీ, మలమూత్ర విసర్జన చేయడం కానీ చేయకూడదని ఈ విషయాన్ని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి వాళ్లకి అర్థమయ్యే రీతిలో అవగాహన కలిగించాలని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగం కావడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ పద్మలత అన్నారు. రాజమహేంద్రి మహిళా కళాశాల చైర్మన్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో ప్రతి ఒక్క విద్యార్థి ఎన్.ఎస్.ఎస్. లో జాయిన్ అయ్యి సేవా భావంతో మెలిగి సమాజంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు ఏ విధంగా సేవ చెయ్యాలో విద్యార్థి దశ నుంచే నేర్చుకునే సదవకాశం కలుగుతుందని అన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ ఈ క్యాంపు ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ వారి ఆదేశాలతో ఏడు రోజులు జరుగుతుందని ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. లు తీసుకున్న రత్నంపేట స్లమ్ ఏరియా ఏదైతే ఉందో ఆ ఏరియా ని వాలంటీర్లకు చేతనైనంత వరకు బాగు చేయాలని అసలు ఏరియాలో ఉండేటటువంటి పేదవారికి వ్యక్తిగత పరిశుభ్రత ఏ విధంగా పాటించా లో వారికి వివరించి చెప్పాలని అన్నారు. తఈ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ప్రత్యేక సేవా శిబిరం కార్యక్రమం లో ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. డి.వి.వెంకట రావు ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కే. సుధారాణి 50 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న హెూంమంత్రి

- కారు దిగి క్షతగాత్రుణ్ణి పరామర్శించిన తానేటి వనిత

గోపాలపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర హెూం మంత్రి తానేటి వనిత మానవత్వాన్ని చాటారు. రోడ్డు ప్రమాదంలో గాయాలపాల్కైన వ్యక్తిని పరామర్శించి ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. శుక్రవారం దేవరపల్లి మండలం పర్యటనలో భాగంగా గౌరీపట్నం వెళుతున్నారు. మార్గమధ్యలో దుద్దుకూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ద్విచక్ర వాహన దారుడికి గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న తానేటి వనిత వెంటనే కాన్వాయ్ ఆపి క్షతగాత్రుడిని పరామర్శించారు. కంగారుపడాల్సిన అవసరం లేదని అతనికి ధైర్యం చెప్పారు. తన వ్యక్తిగత సిబ్బంది, భద్రతా సిబ్బందితో క్షతగాత్రుని ఆసుపత్రికి తరలించి వైద్యం అందిన తర్వాత వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆదేశించారు. అనంతరం క్షతగాత్రుడు లింగాల వెంకట్రావుఅని, దుద్దుకూరుకు చెందిన క్వారీలో పనిచేసే వ్యక్తిగా గుర్తించారు. హెూం మంత్రి చూపిన మానవత్వం పట్ల పలువురు ఆమెను అభినందిస్తున్నారు.

జిల్లాలో ఎంఎస్ఎమ్ఈ ఏర్పాటుపై నిర్దేశించిన లక్ష్యాలకై అత్యంత ప్రాధాన్యత

- మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు ఇంటింటి సర్వే
- కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : "యమ్ యస్ యమ్ ఈ " లను గుర్తించి చేయూత అందించి కేంద్ర ప్రభుత్వ ర్యాంప్ పథకం తో ఏకీకృతం చేయడం ద్వారా జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని, అందులో భాగంగా క్షేత్ర స్థాయిలో 20 రోజుల సర్వే ప్రక్రియ కు శ్రీకారం చుట్టినట్లు జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కోసం యమ్ యస్ యమ్ ఈ ల గుర్తించి , వాటినీ మెరుగు పరచడం, అభివృద్ధి చేయడం కోసం ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ అనే స్కీమును ప్రకటించిందని ఆమె పేర్కొన్నారు. ఆమేరకు జిల్లాలో 20 రోజుల పాటు సర్వే ద్వారా ఆసక్తి కలిగిన తయారీ, సేవ మరియు వాణిజ్య రంగాలలోని అన్ని యమ్ యస్ యమ్ ఈ లను గుర్తించడం జరుగుతోందనీ అన్నారు. సర్వే ద్వారా సేకరించిన డేటా డిజిటల్ ప్లాట్ ఫామ్ లోనికి తీసుకువచ్చి ఏపీ యమ్ యస్ యమ్ ఈ వన్ పోర్టల్‌కు అనుసంధానించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు పట్టణ ప్రాంతాలలో వార్డ్ అమెనిటీ సెక్రటరీస్ ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కమిషనర్ పరిశ్రమల శాఖ " ఏపీ యమ్ యస్ యమ్ ఈ "అభివృద్ధి కార్పొరేషన్ వారి సహకారంతో ఈ సర్వే చేస్తున్నట్లు ఇందులో పట్టణ గ్రామీణ ప్రాంతాల అధికారుల పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి బి. వెంకటేశ్వర రావు తెలిపారు. ఇంటింటి సర్వే ను వాలంటీర్ లు ద్వారా సేకరించిన డేటా ఎంట్రీ చేసేందుకు మునిసిపల్ కమిషనర్ లను, మండల అభివృద్ధి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. యమ్.యస్.యమ్.ఇ, సర్వే అండ్ సపోర్ట్ అనే మొబైల్ ఆప్ ను రూపొందించడం జరిగిందని, వాటిలో వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని యమ్ యస్ యమ్ ఈ ల డేటా బేస్ ను అభివృద్ధి చేయడం జరుగు తుందని, వివిధ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కల్పించడంమహిళలు మరియు ఎస్టీ, ఎస్సీ పారిశ్రామిక వేత్తల నైపుణ్యాలను అభివృద్ధి పరచటం మొదలైన సేవలను 'యమ్ యస్ యమ్ ఈ' లకు అందుబాటులో తీసుకుని రావడం సర్వేలో గుర్తించిన నమోదు కాని ' యమ్ యస్ యమ్ ఈ 'లకు అవగాహన శిబిరాలను నిర్వహించి వివిధ రకాల ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందేందుకు అర్హులు అవుతారన్నారు. బ్యాంకు సదుపాయాలు సులభతరం అవుతాయాన్నారు. జిల్లాలోని యమ్ యస్ యమ్ ఈ అసోసియేషన్లు, ఇతర పరిశ్రమల ఆసోసియేషన్లు, వర్తక, వాణిజ్య సంఘాలు సర్వే టీమ్ కు సహకరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించి సర్వేను విజయవంతం చేయవలసినదిగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆ ప్రాంతంలో తెలిపారు.

పేకాట రాయులపై పోలీసులు శాఖ ఉక్కు పాదం

- కఠిన చర్యలు తప్పవు అంటున్నా ఎటపాక ఎస్సై

ఎటపాక, మేజర్ న్యూస్ : పేకాట రాయులపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపింది.అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్సి ఉత్తర్వుల ప్రకారం ,చింతూరు ఎ ఎస్పి ఆదేశాల మేరకు ఎటపాక సీఐ పర్యవేక్షణలొ ఎటపాక ఎస్సై తన బృందంతో శుక్రవారం పేకాట రాయులపై ఉక్కు పాదం మోపి ఐదుగురు పేకాట రాయులను అరెస్ట్ చేయడం జరిగింది.ఎటపాక మండల పరిధిలో గాల గుండాల,పురుషోత్త పట్నం జమయిల్ తోటలొ కొంతమంది పేకాట ఆడుతున్నట్లు వచ్చిన విశ్వానీయ సమాచారం మేరకు ఎటపాక ఎస్సై పార్థసారధి తన బృందంతో పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.వారి వద్ద నుంచి 8200 రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎటపాక ఎస్సై పార్థసారధి మాట్లాడుతూ మండలంలొ ఎక్కడైనా పేకాట, కోడి పందేలు లాంటి జూదాలు ఆడిన,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎటపాక ఎస్సై పార్థసారధి హెచ్చరించారు.జూదల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయాని, కావున మండల ప్రజలు,యువత జూదలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పేకాట, కోడి పందేలు ఆడినట్ల అయితే సమాచారం ఇవ్వగలరని ఆయన తెలిపారు.

ఘనంగా కేదారేశ్వర స్వామి కళ్యాణం చండి హెూమం నిర్వహణ

- కోటిలింగాలకు అభిషేకించిన మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఇర్రిపాకలో ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం మార్చి 1వ తేదీ శుక్ర వారం 5వ రోజు విగ్నేశ్వర పూజ, పరిషత్ పంచగవ్య ప్రాసన, గోపూజ, మహా వ్యాసము రుద్రాభిషేకము, బిల్వార్చన, కుంకుమార్చన, చండి హెూమం ,వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని కేదారేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివ కేశవ పీఠం సంస్థాపక పీఠాధిశ్వరి శ్రీశ్రీశ్రీ మాత శివానంద స్వామిని హాజరై మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు పాల్గొని తమ స్వహస్తాలతో కోటిపార్థివలింగాలకు అభిషేకం నిర్వహించారు. పులిహోర, చక్కర పొంగలి, దద్దోజనం ప్రసాదం భక్తులందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాత శివానంద స్వామిని మాట్లాడుతూ పవిత్ర ఏలేరు నది తీరాన శివ కేశవులు కొలువైనటువంటి ఈ క్షేత్రంలో ఇటువంటి మహా సంకల్పం ద్వారా పుణ్యం జ్యోతుల నెహ్రూ కుటుంబంకే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్న వారందరికీ, చూసిన వారందరికీ, పాల్గొన్న వారందరికీ లభిస్తుందని అన్నారు. ఈ సృష్టి ఉద్భవించింది అండ పిండ బ్రహ్మాండం అయినటువంటి శివలింగం ద్వారానే వెయ్యిలింగాలతో అభిషేకిస్తేనే ఎంతో పుణ్యం లభిస్తుంది. అటువంటిది లక్ష కాదు కోటిలింగాలతో ఈ మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్నారు అంటే ఎంత గొప్ప పుణ్యం లభిస్తుందో మాటల్లో వర్ణించలేమని ఇటువంటి మహత్కార్యానికి వేదికైనా ఏదేరు నది తీరాన ఉన్న ఈ ఇర్రి పాక గ్రామం ఎంతో భాగ్యం చేస్తుందని ప్రతి ఒక్కరూ ప్రశాంతతతో శివనామస్మరణ చేసుకోవాలని ఆమె తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, ముదునూరి మురళీకృష్ణ రాజు, అడబాల భాస్కరరావు, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, సుంకవిల్లి రాజు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, జాస్తి వసంత్, అడబాల రామాంజనేయులు, జంపన సీతారామచంద్ర వర్మ, కుంచె రామకృష్ణ, కందుల బాబ్జి, య ల్లమిల్లి సీఎం, తూము కుమార్, కుంచే తాతాజీ, పాతం శెట్టి బాబ్జి, గురిజాల వెంకన్న దొర, వేలాదిగా భక్తజనం పాల్గొన్నారు.

ఆశ్చర్య పరిచింది...

**- బి.జె.పి.మండల అధ్యక